01ATP21F_01ATP21F.qxd 21-05-2025 PM 10:54 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 22 మే 2025 పేజీలు : 04

-ఇంటికే వస్తానన్న కాలవ శ్రీనివాసులు ఏం మాట్లాడాలో తెలియకే రాలేదు

-హంద్రీనీవా కాలువలో పారే ప్రతి నీటి బొట్టులో దివంగత వైఎస్సారే కనిపిస్తారు

-డబ్బు దోచుకోవడానికే 3,850 క్యూసెక్కుల సామర్థ్యం పేరుతో కాలువ వెడల్పు

-మీడియాతో ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదించిన వారికి మాట్లాడే అర్హత ఎక్కడిది..?!

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త

కరువు పీడిత రాయలసీమ సస్యశామలం కావాలంటే కృష్ణా జలాలు ఒక్కటే పరిష్కారమని ఎన్నో ఉద్యమాలు, పోరాటాల జరిగిన ఫలితంగా రూపుదాల్చిన హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని కేవలం 5 టీఎంసీల తాగునీటి పథకంగా కుదించి జీవో ఇచ్చిన తెలుగుదేశం ప్రభుత్వ పాలకులకు హంద్రీనీవా గూర్చి మాట్లాడే అర్హత ఎక్కడిదని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి ప్రశ్నించారు. హంద్రీనీవాకు చర్చిద్దామని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకున్న ఈక్రమంలో చర్చలో పాల్గొనడానికిగాను బుధవారం

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఎమ్మెల్సీ ఉరవకొండకు వచ్చిన సందర్భంగా స్థానిక వైఎస్సార్ విగ్రహంవద్ద మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ చర్చకు ఎక్కడికైనా వస్తానని మీ ఇంటికి కూడా వస్తానని చెప్పిన కాలవ శ్రీనివాసులు హంద్రీనీవా శిలాఫలకాలవద్దే చర్చిద్దామంటే రాలేదని విమర్శించారు. హంద్రీనీవా గూర్చి ఏమి మాట్లాడాలో విషయంలేకే ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మైసూరారెడ్డి, రవీంద్రారెడ్డి ఇలా అనేకమంది అనేక రకాలుగా హంద్రీనీవా కోసం ఉద్యమాలు చేసి దివంగత ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఆయన్ను సచివాలయం గేటువద్ద అడ్డుకున్న తరువాత ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను ప్రకటించి 1987లో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశారన్నారు. అయితే ఆయన అధికారంలో ఉన్నన్నాళ్ళు పనులు జరుగలేదన్నారు. ఆ తరువాత సీఎం అయిన చంద్రబాబు 1996లో ఉరవకొండలో, 5 టీఎంసీల తాగునీటి ప్రాజెక్టుగా కుదిస్తూ 1999లో ఆత్మకూరువద్ద ఒకే ప్రాజెక్టుకు రెండుసార్లు శిలాఫలకాలు వేసినా ఒక్క తట్టెడు మన్ను కూడా తీయించలేదని విమర్శించారు. 2004లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా పనులను ప్రారంభిస్తూ ఉరవకొండలోనే శిలాఫలకంవేసి 6,182 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారన్నారు. ఆయన హంద్రనీవా మోదటి దశను పూర్తి చేయించి రెండవ దశలో కొంతమేర పనులు చేయించిన ఫలితంగానే 2012లో హంద్రీనీవాకు నీళ్లు వచ్చాయని కాలువలో పారే ప్రతి నీటి బొట్టులోనూ వైఎస్సారే కనిపిస్తున్నారన్నారు. 2019 వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యే సమయానికి రాష్ట్ర ఖజానాలో కేవలం 100 కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయని ఈ విషయాన్ని నాడు యనమల రామకృష్ణుడే బహిరంగంగా చెప్పారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రెండేళ్లపాటు కరోనా విలయ తాండవం చేయగా వై.ఎస్.జగన్ రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ హంద్రీనీవాకు 1,023 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారన్నారు. అంతే కాకుండా 6,300 క్యూసెక్కుల సామర్థ్యానికి కాలువను వెడల్పుచేయాలని 9,318కోట్ల రూపాయలు మంజూరు చేయగా టెండర్లుకూడా పూర్తి అయ్యాయన్నారు. ఆ తరువాత వివిధ కారణాలు, ఎన్నికలు రావడంతో పనులు జరుగలేదన్నారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం కేవలం 3,850 క్యూసెక్కులతో కాలువ వెడల్పు ఎందుకు చేస్తున్నారో చెప్పాలన్నారు. మల్యాల నుండి జీడిపల్లి వరకు 216 కిలోమీటర్లు

మిగతా 4 లో...

దమ్ము ధైర్యం లేనోడికి బహిరంగ సవాళ్లెందుకు..?

శివరామిరెడ్డికి చెప్పుకునే దమ్ములేకే పలాయనం - మరోసారి ముఖ్యమంత్రిని నిందిస్తే ఖబడ్దార్ - ప్రభుత్వ విప్ కాలువ ఫైర్.

జీడిపల్లి రిజర్వాయర్ వద్ద బుధవారం చర్చ కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఇతర నేతలు..

బెలుగుప్ప, మే 21, ప్రభాతవార్త

దమ్ము, ధైర్యం లేనోడికి బహిరంగ సవాళ్ళేందుకని వైకాపా నేత శివరామిరెడ్డిపై ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఫైర్ అయ్యారు. ఐదేళ్ల వైకాపా పాలనలో హంద్రీనీవా పనులపై నిర్లక్ష్యాన్ని ఎండగడ తారనే భయంతోనే ఉరవకొండ నుండి పలాయనం చిత్తగించారని ధ్వజమెత్తారు. ప్రజా సమక్షంలో చెప్పుకోలేని దద్దమ్మలు మరోసారి తమనేత, ముఖ్యమంత్రి చంద్రబాబు క్రియశీలతను సందేహించినా, లేనిపోని అభాండాలు వేయాలని ప్రయత్నించినా సహించేదిలేదని హెచ్చరించారు. ఇరువురు నేతలు చేసుకున్న సవాల్ మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు జీడిపల్లి రిజర్వాయర్ వద్దకు కాలవ చేరుకున్నారు. తమ అభిప్రాయాలు తెలియచేయటానికి వీలుగా ప్రత్యేక వేదిక ఏర్పాట్లు చేయించారు. ఛాలెంజ్ స్వీకరించిన శివరామిరెడ్డి కోసం మధ్యాహ్నం ఒంటిగంట వరకు అక్కడే ఎదురు చూసినా... ఆయన ఆచుకిలేదు. ఉరవకొండ ఆర్ అండ్ బి అతిథిగృహంలో శివరామిరెడ్డి ప్రెస్మీట్ యేర్పాటుచేసి జీడిపల్లి వద్దకు వెళ్ళాలంటే రవాణా ఇబ్బందని, వర్షం వస్తే కష్టమని, ఉరవకొండలో బాగుంటుందని చెప్పారు .శివరామిరెడ్డి వైఖరిపై కాలవ శ్రీనివాసులు

మిగతా 4 లో...



అభివృద్ధికి మారు పేరు తెలుగుదేశం -మంత్రి సవిత

- పార్టీకి పునాదులు కార్యకర్తలే ఎంపీ బీకే పార్థసారథి - అంగరంగ వైభవంగా మినీ మహానాడు

మినీ మహానాడులో ప్రసంగిస్తున్న రాష్ట్ర మంత్రి సవిత,హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ర్యాలీగా వస్తున్న మంత్రి సవిత తెలుగుదేశం కార్యకర్తలు

పెనుకొండ మే 21 ప్రభాతవార్త

అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి సవిత అన్నారు. పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మినీ మహానాడులో ఆమె మాట్లాడారు.వైసిపి హయంలోదోచుకో,దాచుకో,పంచుకో అనే సంస్కృతికి తెర లేపారని,ప్రజలు ఎమైపోతె ఎంటి మనం బాగుండాలనే ధోరణి అవలంభించారన్నారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసిపి ఐదేళ్ళలో చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం కేవలం పది నెలల్లో పూర్తి చేసిందన్నారు,గత పాలకుల నిర్లక్ష్యం వలన పెనుకొండ అస్తవ్యస్థం అయ్యిందని ,ఎన్నో పరిశ్రమలు వెళ్ళిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేసారు, గతంలో వలస పక్షులు ఇక్కడకు రావడం, దొరికింది దోచుకోవడం తరువాత పారిపోవడం జరిగేదని,వైసిపి మంత్రిగా ఉన్న కూడా పెనుకోండలో అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు, తాను మంత్రిగ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి పెనుకోండ నియోజకవర్గం వ్యాప్తంగా నూతన రోడ్లు,డ్రయినేజీలు,సిసి రోడ్లు,బోర్లు వేయించామని,అమృత్ పథకం ద్వారా పెనుకోండ మున్సిపాలిటీ లో 100 కోట్లతో ఇంటింటికి తాగునీరు అందిస్తామన్నారు. అభివృద్ధితో పాటు పిల్లల చదువులు ముఖ్యమని బిసి హస్టల్స్ ను పునః ప్రారంభించామని,మోన్న వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో ఎంజేపి పాఠశాలలు మొదటి స్థానంలో నిలిచాయంటే అది అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అన్నారు,మాజి సియం పరదాలకే పరిమితమయ్యాడని,పచ్చని చెట్లు నరికేయించాడని,నిరుద్యోగ యువతకు భవిత లేకుండా చేశాడని ఆవేదన వ్యక్తం

మిగతా 4లో....

పుట్టపర్తి ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

– కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటాం -మినీ మహానాడులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

శ్రీ సత్యసాయి జిల్లా, మే 21 , ప్రభాతవార్త ప్రతినిధి:

పుట్టపర్తి ప్రజల సంక్షేమమే మా లక్ష్యం అని, తెలుగుదేశం పార్టీకి అండ దండగా ఉన్న కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటామని పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గం మినీమహానాడు అట్టహాసంగా నిర్వహించారు.తొలుత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా. ఆవిష్కరించి. జ్యోతి ప్రజ్వలనచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధే తమ అజెండా అని, నియోజకవర్గంలో 193 చెరువులు నింపి పుట్టపర్తిని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామన్నారు. ఈఐదేళ్లలో ప్రజలకు శాశ్వత శుద్ధ త్రాగునీరు అందిస్తామని, పుట్టపర్తికి జూనియర్ కాలేజ్ తీసుకొస్తామని తెలియజేశారు. కార్యకర్తలే టీడీపీకి కొండంతబలమని, టిడిపికార్యకర్తల త్యాగఫలితమే పల్లెకుటుంబానికి 30 ఏళ్లుగా సేవచేసే భాగ్యంకలిగిందన్నారు. కార్యకర్తల కుఏ కష్టం వచ్చినా మా కుటుంబ సభ్యుడిలా భావించి ఆదుకొనే బాధ్యత తీసుకుంటామన్నారు. చివరి శ్వాస ఉన్నంత వరకు ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోలేనిదని, స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల అభ్యున్నతికోసం తెలుగు దేశంపార్టీని స్థాపిస్తే ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దిశగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకురావడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుతో ప్రత్యేకంగా చర్చించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్య మని, సమాజానికి ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కి రూపం ఇచ్చారని ఎన్టీఆర్ చంద్రబాబులు అభివృద్ధికి సంక్షేమానికి దిక్సూచిలు అన్నారు. మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి బాగోగులు చూస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోనే కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్ అని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఐదేళ్లపాటు ఇబ్బందులకు గురి చేశాడని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో నాతో సహా నియోజకవర్గంలో చాలా మంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసారన్నారు. రాబోయే నాలుగేళ్లలో పుట్టపర్తి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అన్నదాతలకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 60 వేల మందికి పైగా తెదేపా సభ్యత్వం తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు వెలకట్టలే నిదన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క టీడీపీకే సొంతం అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ ,టీడీపీ అధికారంలోకివస్తే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చూస్తే.. జగన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని దోచేయాలని చూస్తారని గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్గా మార్చిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందన్నారు.

మినీ మహానాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నంలో డిగ్రీ కళాశాల అభివృద్ధి చేస్తామని, నియోజకవర్గంలో పాలిటెక్నికల్ కాలేజీ తీసుకొస్తామన్నారు. బుక్కపట్నం చెరువు కింద ముంపు ప్రాంతాలకు చెందిన కొత్తచెరువు ,పుట్టపర్తి ,బుక్కపట్నం మండల రైతులకు పరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆరు మండలాల. కన్వీనర్లు రామాంజినేయులు ,జయచంద్ర గోపాల్ రెడ్డి, శంకర్ , విజయకుమార్,వలిపి శ్రీనివాసులు , రామకృష్ణ , మల్లి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పిట్ట ఓబుల్ రెడ్డి ,శాలెక్క గారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ నాయక్,మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి,జోనల్ ఫైవ్ ఇంచార్జ్ ఎల్ఐసి నర్సింలు, ,సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గంగన్న, బెస్త చలపతి,యువ నాయకులు రామ్ లక్ష్మణ్,జిల్లా పార్టీ నాయకులు ఆరు మండల్జాలపార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, తెలుగు రైతు నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ బూత్ ఇన్చార్జులు ఐటిడిపీ తెలుగు యువత నాయకులు మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ సమన్వయకర్తలతో మిథున్ రెడ్డి భేటీ

- పార్టీ పరిశీలకులుగా రమేష్‌రెడ్డి, నరేష్‌కుమార్ రెడ్డి - భవిష్యత్ పోరాటాలపై సమాలోచనలు - హంద్రీనీవా, ఆర్డిటి సమస్యపై కార్యాచరణ

ఉమ్మడి అనంతపురం జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలతో సమావేశమైన ఎంపి మిథున్‌రెడ్డి

అనంతపురం, మే 21 ప్రభాతవార్తబ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒకవైపు కూటమి ప్రభుత్వ చర్యలను ఎండ కొడుతూ మరోవైపు వైసీపీ బలోపేతం కోసం నియోజకవర్గ సమన్వయకర్తలతో వైసీపీ రాయలసీమ ఇంచార్జి, ఎంపీ మిథున్ రెడ్డి బుధవారం అనంతపురంలో సమావేశం నిర్వహించారు. స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని ఒక ప్రైవేట్ హోటల్లో నిర్వహించే ఈ సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అని నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు, జిల్లాలో పార్టీ తరఫున రాష్ట్రస్థాయి పదవులు పొందిన వారు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీడియాను అనుమతించకుండా పార్టీ నేతలతో అంతర్గతంగా మిథున్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. రాయలసీమ జిల్లాల్లో హంద్రీ ఒక పథకం కింద ఎక్కువ సాగునీరు భవిష్యత్తులో తీసుకొని వచ్చేందుకు వీలు లేకుండా కాలువ లైనింగ్

మిగతా 4లో....

విచారణ పూర్తయినా.. చర్యలు శూన్యం...

అనంతపురం వైద్యం మే 21 ప్రభాతవార్త

ఆత్మకూరు సహకార కేంద్ర బ్యాంకులో నకిలీ పట్టాలు రుణాలు మంజూరు చేసిన ఘటనపై బ్యాంకు సిబ్బంది నలుగురు హస్తం ఉందని బ్యాంకు పూర్వపు సీఈవో ఏబి రాంప్రసాద్ చేసిన విచారణలో తేటతెల్లమైంది అయినప్పటికీ సదరు సిబ్బందిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో ఇతర సిబ్బంది సైతం సునాయాసంగా తప్పుచేసి తప్పించుకోవచ్చని ధీమాతో ఉన్నారు. ప్రజల సొమ్మును అప్పనంగా దోపిడీదారులకు దోచి పెట్టిన బ్యాంకు ఉద్యోగులపై ఎందుకు చర్యలు తీసుకోలేదో ఉన్నతాధికారులకే తెలియాలి. ఆత్మకూరు సహకార కేంద్ర బ్యాంకులో పనిచేసిన సిబ్బంది రాజేంద్రప్రసాద్, నాగార్జున ,నరసింహమూర్తి, అరుణ లు వంక పోరంబోకు భూమికి రూ 20 లక్షల రుణాన్ని మంజూరు చేశారు.అయితే సదరు పోరంబోకు భూమి మీద రుణాన్ని పొందిన వారు రుణాన్ని తిరిగి చెల్లించకుండా పోవడంతో నిరర్థక ఆస్తిగా మిగిలిపోయి బ్యాంకు కు గుదిబండగా మారింది. వడ్డీతో సహా ఇప్పుడు రూ.40 లక్షలకు చేరింది. లోన్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై తక్షణ చర్యలకు ఉపక్రమించి బ్యాంకు రావాల్సిన మొత్తాన్ని వారి వద్ద నుండి వసూలు చేయాలనే డిమాండ్ బ్యాంకు ఖాతాదారుల నుండి వినపడుతోంది. విచారణ అధికారిగా ఉన్న రాంప్రసాద్ విచారణను సుమారు సంవత్సరం కాలం పక్కదో పట్టించి చివరకు ఆప్కాబ్ అధికారుల మొట్టికాయలతో ఎట్టకేలకు మే మొదటి వారంలో విచారణ నివేదికను పూర్తి చేసి బ్యాంకు పర్సన్ ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు అందజేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. త్వరలో బ్యాంకు నూతన పాలకవర్గం ఏర్పడే అవకాశం ఉన్నందున వారిని ప్రసన్నం చేసుకుని ఈ అంశాన్ని తొక్కి పెట్టాలని చూస్తున్నారని సమాచారం.

ప్రభుత్వం మారినా మాజీ సీఎం ఫోటో తొలగించరా

– జడ్పి సిఇఓపై ఎమ్మెల్యేల ఆగ్రహం

అనంతపురం సిటీ, మే 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఏడాది గడుస్తున్నా జిల్లా పరిషత్‌లో మాజీ సీఎం జగన్‌మహన్‌రెడ్డి ఫోటో తొలగించరా అని జడ్పి సిఇఓ రామచంద్రారెడ్డిపై ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్‌లో జరిగిన సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్.రాజులు హాజరయ్యేందుకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌లోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటం ఉండటం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటోకు సముచిత స్థానం లేకపోవడాన్ని గమనించి సిఇఓను పిలిపించి తక్షణమే మాజీ సీఎం ఫోటో తొలగించాలని పట్టుబట్టారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటోను సైతం సీటుకు ఎదురుగా కాకుండా వెనుకవైపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో అప్పటికప్పుడు మాజీ సీఎం వైఎస్.జగన్ చిత్రపటాన్ని తొలగించి సీఎం చంద్రబాబు చిత్రపటాన్ని చైర్మన్ వెనుకవైపు ఏర్పాటు చేయించడంతో సమస్య సర్దు మనిగింది.

జడ్పి సిఇఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యేలు

02ATP27_02ATP27.qxd 21-05-2025 PM 10:38 Page 1

జిల్లా జడ్జి దృష్టికి సమస్యలు

హిందూపురం టౌన్ మే 21 ప్రభాతవార్త

జడ్జికి జ్ఞాపికను అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భీమరావు దృష్టికి హిందూపురం కోర్టు సమస్యలను బుధవారం హిందూపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వన్నూరప్ప, న్యాయాధి శివశంకర్, ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ నెంబర్ ఆలూరు రామిరెడ్డి, కదిరిష్ తదితరులు తీసుకెళ్లారు. జిల్లా జడ్జి భీమరావును మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కోర్టు ప్రధానంలో ఉన్న పాత బిల్డింగ్ డెమోలిష్, అదేవిధంగా కొత్త భవనంలో నీటి సమస్య, పాత కోర్టు లో సమస్యలను జిల్లా దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా జడ్జిస్ స్పందిస్తూ సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

భూసేకరణపై రైతుల నిరసన

హిందూపురం టౌన్ మే 21 ప్రభాతవార్త

తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న రైతులు.

హిందూపురం రూరల్ మండలం చలివెందుల, రాచపల్లి గ్రామాలలో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న భూ సర్వే ఆపాలని బుధవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, వెంకటరామిరెడ్డి, జంగాలపల్లి పెద్దన్న, తదితరులు మాట్లాడుతూ చలివేంద్ర రాచపల్లి గ్రామాల రైతులు పొలాలపై ఆధారపడి జీవిస్తున్నారని పొలంలో పంట పండించుకుని దానిపైనే ఆధారపడి ఉన్నారని ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు ఇటీవల రెండు గ్రామాల రైతులు భూమి యొక్క పాసుపుస్తకం ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం తీసుకొని రావాలని చాటింపు చేయించారు. అయితే రైతుల భూములను ఎందుకు తీసుకుంటున్నారో రైతులకు పూర్తిగా సమాచారం ఇవ్వకుండా అడ్డదారిలో భూసేకరణ నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. భూ సేకరణ నిర్వహించాలంటే జిల్లా కలెక్టర్ లేదా సబ్ కలెక్టర్ ఆయా గ్రామాలలో గ్రామ సభ ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించిన అనంతరం భూసేకరణ చేపట్టాలని కోరారు. అలా కాకుండా రైతులను భయాందోళనలకు గురిచేసి భూములు లాక్కోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తాహసిల్దార్ కార్యాలయానికి తాళాలు వేసేందుకు ప్రయత్నించారు.

చిన్నారి పై అత్యాచారయత్నం

కామాంధుడికి దేహశుద్ధి చేసిన మహిళలు

హిందూపురం మే 21 ప్రభాతవార్త

నిందితుడు మూర్తి

మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని(9)పై ఓ కామాంధుడు అత్యాచారయత్నానికి ప్రయత్నించిన సంఘటన హిందూపురం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూమకుంట చెప్పోస్టులో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అవారగా తిరిగే నరసింహమూర్తి(39) తన పక్కింటిలో ఉన్న చిన్నారిపై కామంతో కళ్ళు కప్పి దుర్మార్గపు ఆలోచన చేశాడు. చిన్నారి తల్లిదండ్రులు సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో పనికి వెళ్లగా మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ లో ఆడుకుంటున్న బాలికను చూసి చాక్లెట్లు ఇస్తానని మాయ మాటలు చెప్పి వంటగది పక్కనున్న షెడ్డు లోనికి తీసుకెళ్లాడు. బలవంతంగా ఆ పాప బట్టలను విప్పి అత్యాచారం చేయబోగా కేకలు వేసింది. అటుగా వెళుతున్న ఓ మహిళ చిన్నారి అరుపులు విని పరిగెత్తి అక్కడికి వెళ్ళింది. విషయం తెలుసుకొని మరికొందరు మహిళలు కూడా అక్కడికి చేరుకుని నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. పోలీసులు వచ్చేంతవరకు అతడు పారిపోకుండా అక్కడే కాపలా కాశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

రిసర్వేను పరిశీలించిన తహసీల్దార్ ఆర్ సుమతి

బ్రహ్మ సముద్రం మే 21 ప్రభాతవార్త

రీ సర్వేన పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని వేపలపర్తి గ్రామము నందు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నారు సదరు రిసర్వే కార్యక్రమంను బ్రహ్మ సముద్రం తహశీల్దార్ సుమతి డి ఐ సూర్య నారాయణ రెడ్డి పరిశీలించి సిబ్బందికి సూచిస్తూ రైతులను ముందుంచుకొని ఎలాంటి సమస్యలు లేకుండా సక్రమంగా సర్వే నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా రైతులు సైతం తమ పొలాలను సర్వే చేస్తున్నపుడు సిబ్బందితో సహకరించి మీయొక్కభూముల హద్దులను సక్రమంగా చూయించుకోవాలని తెలియ జేయడం జరిగింది ఈ కార్య క్రమంలో తహశీల్దార్ సుమతి. ఆర్ఐ నాగిరెడ్డి. డిఐ సూర్య నారాయణ రెడ్డి. విఆర్ఓలు హనుమంత రావు. మల్లికార్జున. సర్వేర్ లు రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం సిబ్బందితో రివ్యూ

బ్రహ్మ సముద్రం మే 21 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ నంద కిషోర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాసులు జెఈ లు హాజరై గ్రామాలయందు సమస్యల గూర్చి సిబ్బందితో చర్చించడం జరిగింది నూతన ఇళ్ల నిర్మాణం. పాత ఇళ్లు పూర్తించేపటేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ నంద కిషోర్. హౌసింగ్ డిఈ శ్రీ నివాసులు. ఏఈ జయ చంద్ర. ఉపాధి హామీ జేఈ జయ ప్రకాష్. ఏపీ ఓ రవిచంద్ర రాజు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్ఓబీ బాధితులకు అన్యాయం...!

రైల్వే ఓవర్ బ్రిడ్జిబాధితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పరిటాలశ్రీరామ్...!

ధర్మవరం, మే 21(ప్రభాతవార్త)

ఆర్డీఓమహేశ్‌తో మాట్లాడుతున్న పరిటాలశ్రీరామ్

వట్టణంలోని కదిరిగేటు రైల్వే ఓవర్ బ్రిడ్జిబాధితులకు ఎక్స్గ్రేషియా అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆర్డీఓ మహేష్ ను కోరారు. బుధవారం పరిటాలశ్రీరామ్ ఆర్డీఓ మహేష్ ను కలిసి కదిరిగేటు వద్ద ఆర్ ఓబీ బాధితులకు గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అన్యాయం గురించి వివరించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... కదిరిగేటు రైల్వే ఓవర్ బ్రిడ్జి బాధితులకు ఎక్స్గ్రేషియా చెల్లింపులో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్వవహరించడంతో వారికి అండగా నిలిచి అప్పట్లో అందోళనకూడా చేపట్టామన్నారు. తమప్రభుత్వం అధికారంలోకి వస్తేవెంటనే ఎక్స్గ్రేషియా పెంచి బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చామన్నారు. గతవైసీపీ హయాంలో బాదితులకు ఇళ్లస్థలాలకు కానీ ఇళ్లకు కానీ సరైన కొలతలుచూపకుండా ఇష్టానుసారం కొలతలువేసి బాదితులను భయభ్రాంతులకుగురిచేసి ఇళ్లనుఖాలీచేయాలని గతపాలకులు హుకుం జారీ చేశారన్నారు. ప్రస్తుతం తాను సంబంధిత మంత్రులతో, ప్రభుత్వంతో మాట్లాడి గతంలో కన్నా ఒక్కొక్క సెంటుకు అదనంగా రూ.4..50లక్షల పైబడి బాదితులకు ఎక్స్ గ్రేషియాచెల్లించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా బాదితుల పక్షాన నిలబడి సహకరించిన ఆర్డీఓ మహేష్‌కు పరిటాలశ్రీరామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిటాలశ్రీరామ్ వెంట టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, నాయకులు పణికుమార్, నాగూర్గస్సేన్ ఉన్నారు.

రోడ్డుకు అడ్డంగా వేసిన మట్టిని తొలగించి సమస్య పరిష్కరించండి

రాయదుర్గం, మే 21 ప్రభాతవార్త

మండలంలోని కదరాంపల్లి గ్రామంలో ఎన్సిసికాలనిలో రోడ్డుకుఅడ్డంగా వేసినమట్టిని తొలగించి సమస్యను పరిష్కరించాలని గ్రామానికిచెందిన కాలనీ ప్రజలు ఎంపీడీఓనుకోరారు బుధవారం ఈమేరకు వినతిపత్రం అందించారు. ఈ విషయంపై గతంలో పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని పేర్కొన్నారు కావునా వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

తిరుచానూరు అమ్మవారి కుంకుమతో వీర జవాన్ మురళి ఫోటో

-జవాన్ తల్లిదండ్రులకు ఫోటో అందచేసిన తిరుపతికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ చిరంజీవి, క్లౌడ్ టీం ఆర్గనైజేషన్

గోరంట్ల, మే 21 ప్రభాతవార్త

కుంకుమతో తయారు చేసిన వీర జవాన్ ఫోటో

జవాన్ తల్లిదండ్రులకు ఫోటోను అందచేస్తున్న ఆర్టిస్ట్ బృందం

ఆపరేషన్ సింధూర్‌లో వీరమరణం పొందిన జవాన్ మురళినాయక్ అరుదైన చిత్రాన్ని కాటన్ వస్త్రంపై తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కుంకుమతో తిరుపతికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ పల్లి చిరంజీవి గీశాడు. తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని కల్పించడం కోసం ఇలా చేశానన్నారు. గోరంట్ల మండలం కల్లితాండా గ్రామానికి తిరుపతి నుండి వచ్చిన మైక్రో ఆర్టిస్ట్ పల్లి చిరంజీవి, క్లౌడ్ టీమ్ ఆర్గనైజేషన్ కలిసి అమ్మవారి కుంకుమతో వేసిన వీర జవాన్ మురళినాయక్ చిత్రాన్ని ఆయన తల్లిదండ్రులకు అందచేసి దేశభక్తిని చాటుకున్నారు. వీర జవాన్‌పై అభిమానంతో ఒక చిత్రకారుడుగా నా దేశభక్తిని చాటానని పల్లి చిరంజీవి తెలియచేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీలు పల్లి చిరంజీవిని అభినందిస్తూ ప్రోత్సహించినట్లు తెలిపారు.

గుత్తిలో ఘనంగా తిరంగా ర్యాలీ

గుత్తి, మే 21 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల గుత్తి పట్టణంలో బుధవారం తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాలు మాట్లాడుతూ మన దేశానికి ఎలాంటి నష్టం జరగకుండా, పాకిస్థాన్‌లో తీవ్రవాదులను వారి స్థావరాలను ధ్వంసం చేసిన సైనిక సామర్థ్యాన్ని వారు కొనియాడారు. అనంతరం ప్రాణాలు అర్పించిన జవాన్ మురళినాయక్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, బిజెపి పట్టణ కన్వీనర్ వెంకప్ప, ప్రధాన కార్యదర్శి నూర్‌హసన్‌భాష, మాజీ జవాన్లు, బిజెపి నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయంలో గత ప్రభుత్వ ఫోటోలు తొలగింపు

బత్తలపల్లి, మే 21 ప్రభాతవార్త

గత ప్రభుత్వ ఫోటోలను తొలగిస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రంలోని సచివాలయం2లో గత ప్రభుత్వానికి సంబంధించిన ఫ్లెక్సీలు గోడ పత్రికలు ఉండగా వాటిని తెదేపా నాయకులు తొలగించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మారి సంవత్సరమైనా సచివాలయ సిబ్బందికి పాత ప్రభుత్వ గోడ పత్రికలు, ఫ్లెక్సీలను తొలగించే ఆలోచన రాకపోవడం విచారకరమన్నారు. మండలంలోని మిగతా కార్యాలయాలలోనూ గత ప్రభుత్వానికి సంబంధించి ఏవైనా ఫోటోలు, ఫ్లెక్సీలు, గోడ పత్రికలు ఉన్నయెడల అధికారులు స్పందించి వెంటనే వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, నాగార్జున రెడ్డి, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ పళ్ళపోతల శ్రీరాములు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సదాశివ, మండల మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ రఫీ, యూసుఫ్, గోగుల రాజు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా నిలబడి పోరాడండి

వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి

సమావేశంలో పాల్గొన్న దీపికా వేణురెడ్డి

హిందూపురం మే 21 ప్రభాతవార్త

ప్రజా ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పై పోరాడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి సూచించారు. ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్చార్జిల సమావేశంలో హిందూపురం నుంచి దీపిక వేణురెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్తగా కొత్తగా నియమించిన రమేష్ రెడ్డితో నియోజకవర్గ ఇన్చార్జిలు సమన్వయంతో కలిసి పార్టీ కోసం పని చేయాలని స్పష్టం చేశారు.

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కార్యదర్శిగా మైనుద్దీన్

కాజా మైనుద్దీన్ (ఫైల్‌ఫోటో)

గుత్తి, మే 21 ప్రభాతవార్త

ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ నూతన కార్యదర్శిగా స్థానిక వ్యాపారవేత్త, యాడికి ఖాజా మైనుద్దీన్‌ను నియమించారు. ఈ మేరకు చైర్మన్ హాజీ మహమ్మద్ ముజాహిద్, షోయబ్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు అండగా వుంటూ తన సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు...!

ధర్మవరం, మే21,(ప్రభాతవార్త)

నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. పట్టణములోని కళాజ్యోతి సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంపర్తి పరమేష్ ఆయన అనుచరవర్గం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 1991లో మరణించారన్నారు. వారు భారతదేశానికి అతి చిన్న వయస్సులోనే ప్రధానమంత్రి అయ్యారన్నారు. 1984 నుండి 1989 వరకు ఆయన భారతదేశానికి సేవలు అందించారన్నారు. వారు ఏడవ ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. ఆ సమయంలో వారు భారతదేశపు అతి చిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ అడుగుజాడలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిమ్, మునాఫ్, టిప్పుసుల్తాన్, మురళి, తాహిర్ రాజు పాల్గొన్నారు.

హనుమ జయంతి సందర్భంగా నేమకల్లు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

బొమ్మనహాల్ మే 21 ప్రభాతవార్త :

వ్యాసరాజ ప్రతిష్టాపించిన మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నేమకల్లు ఆంజనేయ స్వామికి గురువారం విశేషంగా పంచామృత అభిషేకం, విశేషాలంకారం పుష్పాలంకరం, మరియు ఉదయం 9.30 గంటలకు హనుమద్వ్రతం మొదలవుతుంది తర్వాత 11 గంటల నుండి హనుమత్ హోమం, హోమాన హోమం కార్యక్రమం జరుగునుంది తర్వాత అన్నదాన కార్యక్రమం ఉంటుంది అని ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ ఆచార్యులు, ఉప అర్చకులు సంతోష్ కుమార్ ఆచార్యులు, ఈవో నరసింహారెడ్డి, మరియు అన్నదాన కమిటీ , మాజీ ధర్మకర్తల మండలివారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొంది స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించాలని తెలియజేశారు.

ఆటో,ద్విచక్ర వాహనం ఢీకొని బేల్దారి మృతి...!

ధర్మవరం, మే 21(ప్రభాతవార్త)

మృతిచెందిన బేల్దారి మహేంద్ర

పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో రోడ్డుదాటుతున్న బైకును ఆటో డీకొనడంతో బేల్దారి మహేంద్ర(25) మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపినవివరాల మేరకు... చిత్తూరుకు చెందిన మహేంద్ర ఏడేళ్ల క్రితం ధర్మవరం కు వలస వచ్చాడు. ఇక్కడ బేల్దారి పనులు చేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుటుండేవాడు.. మహేంద్ర ద్విచక్రవాహనంలో లక్ష్మీచెన్నకేశవపురంలో విద్యుత్సబ్‌స్టేషన్ ఎదురుగా రోడ్డు క్రాస్ చేస్తుండగా మోటుమర్ల వైపు నుంచి ఆటో వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మహేంద్ర కిందకు పడటంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతునికి బార్యశశికళ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్టు సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

పెట్టుబడి డబ్బులు ఇవ్వమన్నందుకు వ్యక్తిపై దాడి కేసు నమోదు

వజ్రకరూరు మే 21 ప్రభాతవార్త

ఫర్టిలైజర్ షాపులో భాగస్వామ్య వ్యాపారం కోసం పెట్టిన పెట్టుబడి డబ్బులు తిరిగి ఇవ్వమన్నందుకు తనపై దాడి చేశారంటూ మండలంలోని ధర్మపురి గ్రామానికి చెందిన భరత్ రెడ్డి అదే గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి చెన్నారెడ్డి లపై వజ్రకరూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగ స్వామి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ధర్మపురి గ్రామానికి చెందిన శివారెడ్డి బాల రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు భాగస్వామ్య వ్యాపారం తో మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపును నెలకొల్పారు కొద్ది రోజుల తర్వాత బాల రెడ్డి వ్యాపారంవ్యవహారాలలో పాల్గొనటం కానీ, వ్యవహారాలను చక్క పెట్టడం కానీ చేయలేదు. దీంతో శివారెడ్డి అతను పెట్టుబడిగా పెట్టిన రెండు లక్షల రూపాయలను తిరిగి ఇవ్వాలని అతని అన్న అయినా భరత్ రెడ్డి తో బాలరెడ్డిని అడిగించాడు. ఈ విషయంపై ఇద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది మంగళవారం సాయంత్రం బాల రెడ్డి సోదరుడు భాస్కర్ రెడ్డి తండ్రి చెన్నారెడ్డిలు కలిసి భరత్ రెడ్డి ఇంటి పైకి గొడవకు వెళ్లి అతని కట్టెలతో రాళ్లతోనూ దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఐ.ఎఫ్.ఎస్. కు ఎంపికైన అమరాపురం యువకుడు దీక్షిత్

అమరాపురం, మే21 ప్రభాతవార్త

అమరాపురం గ్రామానికి చెందిన పద్మ, ఈశ్వరప్ప దంపతుల రెండవ కుమారుడు దీక్షిత్ ఇండియన్ ఫారెస్ట్‌సర్వీస్ (ఐ.ఎఫ్.ఎస్)కు ఎంపికయ్యాడు. ఓపెన్ కేటగిరీలో ఏకంగా 30వర్యాంకు కైవసం చేసుకున్నాడు. అఖిల భారత సర్వీసులకు అమరాపురం మండలం నుంచి ఎంపికైన తొలి యువకుడిగా చరిత్ర సృష్టించాడు. పద్మ, ఈశ్వరప్ప దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం పెద్ద కొడుకు మంజునాథ, చిన్న కుమారుడు దీక్షిత్ చిన్ననాటి నుంచే చదువుల్లో రాణించేవాడు. దీంతో ఈశ్వరప్ప ఎంత కష్టమైనా తన బిడ్డను బాగా చదివించాడు. అమరాపురంలోని స్ఫూర్తి పబ్లిక్ స్కూల్‌లో పదవ తరగతి వరకు, అనంతరం ఇంటర్ పూర్తి చేశాడు. తదనంతరం హార్టికల్చర్‌లో డిగ్రీ పట్టా తీసుకున్నాడు. ఇంట్లో ఉంటూ చదువుకుంటూ యూపిఎస్సీ పరీక్ష రాశాడు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 30వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు . వ్యవసాయ కుటుంబంలో పుట్టిన యువకుడు దేశంలోనే అత్యున్నత అఖిలభారత సర్వీస్కు ఎంపిక కావడంతో అతని స్వగ్రామం అమరాపురం లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా దీక్షిత్ ను తల్లిదండ్రులతో పాటు స్నేహితులు, కుటుంబీకులు, బంధువులు ఆనందంతో అభినందించారు.

కొండూరులో భూ సర్వేను అడ్డుకున్న రైతులు



భూ సర్వేను అడ్డుకుంటున్న కొండూరు గ్రామస్తులు

లేపాక్షి, మే 21 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలోని కొండూరు గ్రామంలో ప్రభుత్వం 500 ఎకరాల భూసేకరణను చేపట్టింది. ఇందులోభాగంగా మంగళవారంరాత్రి భూసేకరణకు సంబంధించిన రెవెన్యూ అధికారులు చాటింపు వేయించారు. బుధవారం ఉదయం మండల సర్వేయర్లు భూములను సర్వే చేసేందుకు కొండూరు పొలాలకువెళ్లారు. అయితే రైతులు వారినిఅడ్డుకున్నారు. రైతులు మాట్లాడుతూ తమ ముత్తాతల కాలం నుండి ఈ భూమిని సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. ఈభూములు పోతే తమకు తిండి కూడా వుండదని రైతులు ఆందోళన చేపట్టారు. అనంతరం రైతులు లేపాక్షి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి తహశీల్దార్ సౌజన్యలక్ష్మికి వినతిపత్రం అందచేశారు.

ఆర్డీటి సేవలను కొనసాగించండి సర్పంచ్ కరుణాకర్ గౌడ్

తహశీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

గుడిబండ మే 21 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేద ప్రజలకు ఎనలేని సేవలను అందిస్తున్న ఆర్డీటి సంస్థ సేవలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సేవ్ ఆర్డిటి అంటూ కళ్ళకు గంతలు కొట్టుకొని వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా పేద ప్రజల పాలిట కల్పవృక్షమైన ఆర్డిటి సంస్థకు విదేశాల దేశాల నుండి అందే నిధుల విషయంలో ఉన్న ఎఫ్ సిఆర్ఏను ఇటీవల కేంద్రప్రభుత్వం రద్దుచేయడంతో కులమతాలు, పార్టీలక తీతంగా లక్షలాదిమంది పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని కావున ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పేదల పాలిట కల్పవృక్షమైన ఆర్డిటిసంస్థ యొక్క ఎఫ్సిఆర్ఏను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. తదనంతరం ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికే యులు బిహెచ్ రాయుడు, గిరిధర్ నాయక్, లక్ష్మణ్, అంజినప్ప, కొంకల్లు శివన్న, పిఎన్ మంజునాథ్, శేఖర్, బీమా భాయ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి

గుడిబండ మే 21 ప్రభాతవార్త

తహశీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మండలంలోని ఎండియు ఆపరేటర్లు తమకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ చేయడానికి నియమించిన ఎండియు ఆపరేటర్లను ప్రస్తుతకూటమిప్రభుత్వం అర్ధాంతరంగా తొలగించాలని ఉత్తర్వులు జారీచేయడంతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కావున తమకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివరాజు, రవికుమార్, మహేంద్ర గుప్త, వెంకటేష్ గోపాల్ నాయక్, రఘు, రంగస్వామి, తిప్పే స్వామి, తదితర ఎండియు. ఆపరేటర్లు పాల్గొన్నారు.

పరిపూర్ణ ఆరోగ్యానికి యోగ ఒక చక్కని మార్గం-కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, మే 21, ప్రభాతవార్త

యోగాసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

మానవ

ఘనంగా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఓబుళపతి ఆధ్వర్యంలో మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ 14వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, అల్తాఫ్ హుస్సేన్, అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులు, ప్రధాన కార్య దర్శి త్యాగరాజు నాయక్, శ్రీనివాసులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కె.ఓబుళపతి మాట్లాడుతూ.. మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి అప్రెంటిస్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేశారు. ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా జీతాలు మంజూరు చేయించారు. ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి కోసం అనేక విద్యా సంస్కరణలు అమలు చేశారు. అనేక మంది ఉపాధ్యాయులుకు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతులు కల్పించారు అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి కోసం, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుంది అని తెలిపారు.

వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అంధుల పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలంలోని కొడిగెన హల్లి గ్రామంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల సేవా మందిరంలో 2025-26 విద్యా సంవత్సరానికి 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలు జరుగుచున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల అంధులు, పాఠశాలలో చేరుటకు అర్హులని విభిన్న ప్రతిభావంతు, హిజ్రాల, వయోవృద్ధుల సహాయ సంచాలకులు బి.వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ పొందుకోరు వారు 40శాతం అంధత్వ లోపము ఉన్నటువంటి దృవీకరణ పత్రం(సదరమ్ సర్టిఫికెట్), పుట్టిన తేది సర్టిఫికెట్, కుల ధృవీకరణ సర్టిఫికెట్ లేదా పాఠశాల బదిలీ సర్టిఫికెట్, రేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్‌పాస్ పుస్తకం మొదటి పేజీ జిరాక్స్ కాపీ తదితరాలు తీసుకుని రావాలని కోరారు. పాఠశాలలో చేరిన వారికి ఉచిత విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకములు, వసతి, నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ డబ్బులు, ఫోల్డింగ్ స్టిక్స్, బ్రెయిలీ పుస్తకములు, బ్రెయిలీ కిట్స్, 4 జతల బట్టలు, దుప్పట్లు, ట్రంకు పెట్టె, ప్లేట్లు, గ్లాసులు, బూట్లు, సాక్సులు, టై, బెల్టు, మొదలగునవి ప్రభుత్వంచే సరఫరా చేయబడును. ప్రవేశ రుసుము, డొనేషన్లు లేవు. ఈ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, కంప్యూటర్ విద్య కూడా నేర్పించడం జరుగుతుందని తెలిపారు. మరింత సమాచారం కొరకు 8008889815, టెలీఫోన్ నెంబర్ 08556-297796 సంప్రదించాలని కోరారు.

భారత సైనికుల సేవలకు ఎస్.ఆర్.ఐ.టి కళాశాలనుండి
10లక్షల విరాళం అందజేసిన మాజీ ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం, మే 21 ప్రభాతవార్త

దేశ రక్షణకోసం నిరంతరం ప్రాణాలను తృణప్రాయంగా భావించే సేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా అనంతపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి) తరుపున 10లక్షల రూపాయలు విరాళాన్ని భారత సైన్యానికి కళాశాల చైర్‌పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి (మాజీ ఎమ్మెల్యే),వైస్ చైర్మన్ డాక్టర్ ఎం.రంజిత్‌రెడ్డి కలసి ఈ విరాళాన్ని హైదరాబాద్ లోని తెలంగాణ.ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుండేశ్వర,ఎన్‌వి,కర్ణల్‌వి,సురేష్ గౌడ్ సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లడుతూ దేశరక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి మనం రుణపడి ఉంటాం,ఈ విరాళం మా కళాశాల తరుపున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే విద్యా సంస్థలుగా మేము యువతలో దేశభక్తిని పెంపొందించాలి.మన విద్యా ర్థుల్లో జాతీయ స్పృహ కలిగించడమే మమ్మల్ని ముందుకు నడిపించే లక్ష్యం ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు మనం భారత సైన్యానికి వారి కుటుంబాలకి పక్కన నిలిచామనే భరోసా.ఈ చర్యద్వారా యువతలో దేశపట్ల బాధ్యతను కలిగించడమే అక్ష్యం అన్నారు.

భారత సైనికులకు విరాళం చెక్కును అందజేస్తున్న పద్మావతి

పార్టీకి పునాదులు కార్యకర్తలే ఎంపీ అంబికా లక్ష్మినారాయణ
- అంగరంగ వైభవంగా మినీ మహానాడు

గార్లదిన్నె మే 21 ప్రభాతవార్త:

అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు.గార్లదిన్నె మండలంలోనీ మార్తాడు గ్రామ సమీపంలోనీ టి కన్వెన్షన్ హాల్ నందు మినీ మహానాడు ఘనంగానిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఎంపీ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మినీ మహానాడులో మాట్లాడారు. వైసిపిహయంలోదోచుకో,దాచుకో,పంచుకో అనే సంస్కృతికి తెర లేపారని ,ప్రజలు ఎమైపోతె ఎంటి మనం బాగుండాలనే ధోరణి అవలంభిం చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసిపి ఐదేళ్ళలో చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం కేవలం పది నెలల్లో పూర్తి చేసిందన్నారు.. బండారు శ్రావణి శ్రీ,ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, నియోజకవర్గ అబ్జర్వర్ పర్వీన్ తాజ్, ఉమ్మడి జిల్లా ఏడిసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవండ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడులు భారీ ర్యాలీతో మినీ మహా నాడుకు చేరుకున్నారు. .ర్యాలీలో పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చారు.. యువత పెద్ద ఎత్తున పార్టీ జెం డాలు ప్రదర్శించారు తెలుగుదేశం వర్ధిల్లాలి చంద్రబాబు నాయకత్వం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు..

ప్రసంగిస్తున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

గార్లదిన్నె మే 21ప్రభాతవార్త :

అనంతపురం పార్లమెంట్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,శింగనమలఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులను కంప రాజు శ్రీనివాసులు, సల్కంచెరువు గ్రామం, సింగనమల మండలం రూపాయలు 6,00,000, కురువ నాగమ్మ పెనకచర్ల గ్రామం,గార్లదిన్నె మండలంరూపాయలు 77, 063, బోయ వన్నూరప్ప (మరణించారు) ఉదిరిపికొండ గ్రామం, ఉరవకొండ మండలం రూపాయలు 1,25,550ను అందజేశారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబ అవసరాలను తీర్చడంలో కొంతైనా ఉపశమనం కలిగించా లనే ఉద్దేశంతో మంజూరు చేసి నదని తెలిపారు. బాధిత కుటు ంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండ గా ఉండేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు..

చెక్కుల పంపిణీ చేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎపి పౌరసరఫరాల సంస్థ జిల్లా హమాలీల సమస్యలు పరిష్కరించాలి
- డిఎం ఆఫీస్ వద్ద ధర్నా

అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో

సివిల్ సప్లై స్టాక్ పాయింట్ హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆర్.వి.నాయుడు ఆధ్వర్యంలో డిఎం ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కమిటీ నాగమణి ఆర్.వి.నాయుడు మాట్లాడుతూ.. 2024 జనవరి నుండి పెరిగిన వేతనము, అరియర్స్ అమలు చేయాలని, ప్రతి సంవత్సరం దసరాకు ఇచ్చేటువంటి బట్టలు బట్టల కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దాదాపు మూడు నెలలు క్రిందట జీవో నెంబర్ 14 విడుదల చేయడం జరిగింది. వీటికి అనుగుణంగా పౌరసరఫరాల సంస్థ డిఎం సర్క్యులర్ నెంబరు 6 గత మార్చి నెలలోనే విడుదల చేసి వెంటనే హమాలీలకు అరియర్స్ బట్టలు అన్ని ఇవ్వాలని చెప్పి జిల్లా జాయింట్ కలెక్టర్లకు, డిఎంకి సర్క్యులర్ ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ గత మూడు నెలలుగా డిఎం ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ప్పటికీ హమాలీ కార్మికులకు అరియర్స్ బట్టలు ఇవ్వడం లేదు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 25 జిల్లాలలో అరియర్స్ బట్టలు చెల్లించినప్పటికీ అనంత పురం జిల్లాలో కాలయా పన చేస్తుండడం వల్ల ఈ ధర్నా కార్యక్రమం నిర్వ హించాల్సి వచ్చిందన్నారు. వీటికి డిఎం స్పందిస్తూ శనివారం లోపల హరి యర్ చెల్లిస్తామని, బట్టలు, బట్టలు కూలీ వచ్చేవారం లోపల అందజే స్తామని, ప్రతినెల హమాలి కార్మికులకు వేత నము 15వ తేదీలోపల చెల్లిస్తామని ఇతర సమస్యలు కూడా వెంటనే పరిష్క రిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా హమాలి కార్మికులందరూ డిఎంకి ధన్యవాదాలు చెబుతూ వచ్చే వారం లోపల మా సమస్యలు పరిష్కారం కాకపోతే పనులు ఆపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణస్వామి, శంకర్ అనం తపురం అర్బన్, రూరల్ స్టాక్ పాయింట్ మేస్త్రీలు నారాయణస్వామి, ముని, ఇమాములు, శింగనమల స్టాక్ పాయింట్ మేస్త్రి అక్కులప్ప రాయ దుర్గం మేస్త్రి నాగరాజు కళ్యాణదుర్గం మేస్త్రి రామచంద్ర, కంబదూరు మేస్త్రి విజయ్, గుత్తి మేస్త్రీలు శీనా, రామంజి, యాడికి మేస్త్రి, చిన్న హనుమంతు, ఇతర హమాలీలు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సివిల్ సప్లై స్టాక్ పాయింట్ హమాలీలు

మాట్లాడుతున్న ఆర్‌వి.నాయుడు

టిడిపి ఎమ్మెల్యేల తీరు అప్రజాస్వామ్యం
- గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసిపి జడ్పిటిసిలు

అనంతపురం సిటీ, మే 21 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో టిడిపి ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు అప్రజాస్వామికమని పలువురువైసిపి జడ్పిటిసిలు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లోకి టిడిపి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్.రాజులు వెళ్లి మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రఅటాన్ని బలవంతంగా అధికారులచే తొలగించడాన్ని తప్పు బడుతూ జడ్పి ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పలువురు వైసిపి జడ్పిటిసిలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక బిసి మహిళా జడ్పి చైర్మన్ ఛాంబర్‌లోకి ఆమె లేని సమయంలో టిడిపి ఎమ్మెల్యేలు వెళ్లడమే కాకుండా మాజీ సీఎం ఫోటోను ఏ విధంగా తొలగిస్తారని వారు ప్రశ్నించారు. తమ అభిమాన నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చిత్రప టాన్ని తన ఛాంబర్‌లో పెట్టుకునే స్వేచ్ఛ కూడా జడ్పి చైర్మన్‌కు లేదా అని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి తప్పా స్తాయిని మరిచి ప్రవర్తించడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి జడ్పిటిసిలు

విలేజ్ హెల్త్ సెంటర్ ను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్ డా.అనిల్ కుమార్

అనంతపురం వైద్యం మే 21 ప్రభాతవార్త

అనంతపురం నగరానికి చెరువుగా ఉన్న రుద్రంపేట విలేజ్ హెల్త్ సెంటర్ ను మాత శిశు ఆరోగ్య అడిషనల్ డైరెక్టర్ డా.అనిల్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్లో ఆరోగ్యశాఖ ద్వారా అందే టీకాలు, ఆర్ సి హెచ్ సేవలు, యు విన్ పోర్టల్ ఎంట్రీలు, ఓపి రిజిస్టర్లు ,ఏఎన్ఎం సేవలకు సంబంధించి రికార్డులను పరిశీలించి అందులోని కొన్ని లోపాలను గుర్తించి మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు .అదే హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం రమాదేవి సేవలను గుర్తించి ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

విలేజ్ హెల్త్ సెంటర్ ను సందర్శిస్తున్న ఏడి అనిల్ కుమార్

గుత్తి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధికకు సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా పదోన్నతి
- ఉత్తర్వులు జారీచేసిన డైరెక్టర్ - శుభాకాంక్షలు వెల్లువ

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ (ఎఫ్ ఎసి)గా పనిచేస్తున్న గుత్తి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధికకు సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా పదోన్నతి కల్పించి, అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా పదోన్నతి పొందిన రాధిక జిల్లాలో రిలీవ్ కావడానికి జిల్లా కలెక్టర్‌కు ఈ వారంలో ఫైలు పంపిం చనున్నట్లు తెలిసింది. ఈనెల 31వ తేదీ రిలీవ్ అయ్యి జూన్ ఒకటో తేదీ అన్నమయ్య జిల్లాలో జాయిన్ కాబోతున్నారు. అయితే ప్రస్తుతం జరిగే బదిలీల్లో కొత్త డిడి వచ్చేవరకు మరొక అధికారికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. అయితే జిల్లా కలెక్టర్ ఎవరికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తారన్నది తెలియాల్సి ఉంది. రాధికకు సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా పదోన్నతి వచ్చిన సందర్భంగా బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి శివరంగ ప్రసాద్, అనంత పురం జిల్లా సోషల్ వెల్ఫేర్ కార్యాలయం ఉద్యోగులు, కదిరి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెడ్డి బాలాజీతో పాటు పలువురు హాస్టల్స్ వార్డెన్లు, పలువురు వెల్ఫేర్ అసిస్టెంట్లు పుష్పగుచ్చములు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నూతన సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారికి రాధిక వార్తతో మాట్లాడుతూ.. తనది అనంతపురం జిల్లానే సొంత జిల్లా అని, నేను గ్రూప్-1 పరీక్ష రాసి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఉద్యోగానికి ఎంపికై 09/02/2012న కడప డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీస ర్‌గా జాయిన్ అయ్యానన్నారు. ఆ తర్వాత 15/07/2015న ధర్మవరం డివిజన్‌కు బదిలీ అయ్యానని, ఆ తర్వాత జిల్లాల విభజన జరిగినప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన గుత్తి డివిజ న్‌కు 01/07/2022న బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. అక్కడ పనిచేస్తున్న సమయంలోనే ఆరు నెలల పాటు తాడిపత్రి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వర్తించానని, ఈ ఏడాది ఫిబ్రవరి 17న డీడీ (ఎఫ్ ఏసి)గా పనిచేస్తున్నానని, ఈనెల 20న సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా పదోన్నతి పొంది అన్న మయ్య జిల్లాకు బదిలీ అయ్యానని తెలిపారు. తనకు 2023 ఆగస్టు 15న ఉత్తమ అధికారిక అవార్డు వచ్చిందని, కరోనా సమయం లో కూడా రెండు సార్లు డ్యూటీ చేశానని తెలిపారు. తాను ఇక్కడ పనిచేసిన అంకిత భావంతో పనిచేస్తూ ఉన్నతాది.కారుల మన్ననలు పొందు తున్నానన్నారు. భవిష్య త్తులో కూడా ఇదే స్ఫూరి తోనే పనిచేస్తాన న్నారు. సొంత జిల్లాను వదిలి కొత్త జిల్లాకు వెళ్తున్నందుకు బాధగా ఉందని, అవకాశం వస్తే భవిష్య త్తులో డీడీగా అనంతపురం జిల్లాకు వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజే స్తున్నానన్నారు.

: పదోన్నతి ఉత్తర్వులు అందుకుంటున్న రాధిక

పదోన్నతి పొందిన రాధికకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా కార్యాలయం ఉద్యోగులు

పదోన్నతి పొందిన రాధికకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా కార్యాలయం ఉద్యోగులు

10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాల ప్రధానం
- ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్, ఇన్స్‌ఫైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య అధికారులుతో పురస్కారాల వేడుక - కులాలకు, మతాలకు అతీతంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు - అనంత ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి - ఆకుల రాఘవేంద్ర ఎపిఎస్ఈ, ఇన్స్‌ఫైర్ వ్యవస్థాపక అధ్యక్షులు

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

స్థానిక కోర్టు రోడ్ ఎపిఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఎపిఎస్ఎఫ్, ఇన్స్పైర్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆకుల రాఘవేంద్ర మాట్లాడుతూ..2024-25 సంవత్సరంలో జిల్లా లో విద్యార్థినీ విద్యార్థులు పదవతరగతిలో 550 మార్కులు ఆపైన సాధించిన వారికి ప్రతిభా పురస్కారాలు అవార్డులు ప్రధానము చేయబడునన్నారు. ఈ ప్రతిభా పురస్కారాలు కులాల మతానికి అతీతంగా నిర్వహించబడునని, కావున జిల్లాలోని అన్ని కులాల మతాల విద్యార్థులు అప్లై చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులు 550 మార్కులు ఆపైన సాధించిన వారు మార్కుల జాబితా, ఆధార్ కార్డు, టిసి, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవన్నీ జిరాక్స్ కాపీలు పంపాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా 63 మండలాలు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు అన్ని కులాల, మతాల వారు అప్లై చేసుకొనవచ్చునన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పైయర్ కన్వీనర్ జిలాన్ భాష, ఏపీ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఇన్స్పైర్ కో కన్వీనర్ గంగాధర్, శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, ఏపీ ఎస్ఎఫ్ జిల్లా నాయకులు గురు సాయి, సూరి, ఏపీ ఎస్ ఎఫ్ నగర నాయకులు సిద్దు, పవన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు ఆకుల రాఘవేంద్ర 9985012181, 8885012181, 7730814646 సంప్రదించాలని, అప్లికేషన్లు ఎపిఎస్ఎఫ్ జిల్లా కార్యాల యం, లెవవిస్ షో రూమ్ పైన, 3వ ఫ్లోర్, కోర్టురోడ్, అనంతపురంకు పోస్టు ద్వారా గాని, నేరుగా గాని ఈ నెల 26లోపు పంపాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎపిఎస్ఈ, ఇన్స్‌ఫైర్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర

ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సీనియార్టీ జాబితాలో తప్పులను సరి చేయాలి - పిఆర్‌టియు డిమాండ్

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులలో భాగంగా అనంతపురం జిల్లా ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సీనియార్టీ జాబితాలో అనేక తప్పిదాలు జరిగినట్లు పదేపదే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు డిఇఓ కార్యాలయం దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ ఇప్పటివరకు జాబితాలో ఎటువంటి సవరణలు జరవలేదు. అందువలన ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తుతం పదోన్నతుల షెడ్యూల్ లోపల ఈ తప్పులను సవరించి నూతన సీనియార్టీ జాబితాను విడుదల చేయాలని పిఆర్‌టియు సంఘ పక్షాన రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చంద్రశేఖర్ రెడ్డి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబుని కలిసి ఉదాహరణలతో జరిగిన తప్పిదాలను సాక్షాలతో చూపించి వీటిని సవరించవలసిందిగా సంఘపక్షాన కోరారు. అంతేకాక వివిధ రకాల జాబితాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీరాములు, హరి ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నాయకులు

పేరు మార్పు

నేను, ఎస్.సోమశేఖర్ డి.నెం.3-25, ఓబయ్య వీధి, కంబదూరు గ్రామం మరియు మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్. 18 సంవత్సరాల వయస్సులో నా మైనర్ కొడుకు పేరును నవీన్ నుండి శీలవంతం నవీన్ కుమార్‌గా మార్చారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

1.	Tender Notice No	**64 to 74/General Funds/2025-26/TO**
2.	Scope of work	Construction of Toilet Blocks with urinals in various places in the town
3.	No. of Works	**09 Nos.**
4.	Estimate Cost	**Rs. 15.60 to 18.80 Lakhs**

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

విద్యార్థుల సృజనాత్మక అద్వితీయంశ్రీ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఉమాదేవి

అనంతపురం వైద్యం మే 21 ప్రభాతవార్త

చిన్నారుల రూపొందించిన కళాకృతులు వారి సృజనాత్మకత అద్వితీయమని శ్రీ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఉమాదేవి అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఖాండ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను శ్రీకళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు దత్తత తీసుకొని అందులోని విద్యార్థులు రూపొందించిన కళాకృతులను పరిశీలించి వారికి సృజనాత్మక ముగ్ధురాలై చిన్నారులకు బాక్సులు, స్కెచ్ లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్ర మం లో పాఠశాల ప్రిన్సిపల్ నీతూ చౌహాన్, బల్దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భా.జ.పా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

బుక్కరాయసముద్రం మే 21 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బుదవారం భాజపా మండల అధ్యక్షుడు భీమిరెడ్డిగారి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాకి స్తాన్ పై జరిగిన యుద్ధం ఆపరేషన్‌లో సింధూర్ విజయవంతం మైనందుకు గాను తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మండల తహాశీల్దార్ పుణ్య వతి,ఎంపీడిఓ సాల్మన్‌రాజ్ పాల్గొని యుద్ధంలో అమరులైన వీరజవానులకు శ్రద్ధఆంజ లిగటించాం.అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు.ఈ ర్యాలీ మండల తహాశీ ల్దార్ కార్యాలయం నుండి గ్రామ పంచాయితీ ఆఫీసువరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ తోపాటు వెలుగు ఎపియం నారాయణ స్వామి,బిజెపి నాయకులు మాజీ సర్పంచు అక్కులప్ప,మనోహర్, జనసేనా నాయకులు చొప్ప చంద్రశేఖర్, గ్రామ ప్రజలు తదితిరులు పాల్గొన్నారు.

తిరంగ ర్యాలీలో పాల్గొన్న అధికారులు,రాజకీయ నాయకులు

వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా
-బెంగళూరులో టిడిపి కార్యకర్త వెంకటేష్‌కు మెరుగైన చికిత్సలు
- ఖర్చుకు ఎక్కడా వెనుకాడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

అనంతపురం కలెక్టరేట్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గం మినీ వంపానాడులో కృష్ణకావేరిలో మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్

04ATP21_04ATP21.qxd 21-05-2025 PM 10:54 Page 1

హంద్రీనీవాపై చర్చ నేపథ్యంలో ఉరవకొండలో ఉద్రిక్తత..!!

- బహిరంగ చర్చకై 3 గంటలు వేచి చూసిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి - చర్చలో పాల్గొనేందుకు ఉరవకొండకురాని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు - వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, రైతులతో ర్యాలీ, వైఎస్సార్ విగ్రహానికి నివాళి - తాళాలు వేయడంతో గోడదూకి వెళ్లి హంద్రీనీవా శిలాఫలకాల పరిశీలన - బహిరంగ చర్చకు భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, రైతులు

దివంగత సీఎం వై.ఎస్.రాజ శేఖరరెడ్డి ఆవిష్కరించిన హంద్రీనీవా శిలాఫలకాన్ని చూపుతున్న ఎమ్మెల్సీ,శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ వై.శివరామిరెడ్డి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించిన శిలాఫలకాన్ని చూపుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

: ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, రైతులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త

హంద్రీనీవాకు సుజల స్రవంతి పథకానికి ఏ ప్రభుత్వ హయాంలో ఎవరేం చేశారన్న విషయమై ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ వై.శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మధ్య మొదలైన మాటల యుద్ధం చిలికి చిలికి గాలివానగా మారి ఒకరి నొకరు సవాళ్లు విసురు కొని బహిరంగ చర్చకు సిద్ధమైన క్రమంలో ఉరవకొండలో బుధవారం ఉద్రి కత్త పరిస్థితులు నెలకొన్నాయి. హంద్రీనీవా శిలాఫలకాలవద్ద చర్చించ డానికి ఉరవకొండకు రావాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, లేదు జీడి పల్లికు రావాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చిన క్రమంలో ఈ పరిస్థితి నెల కొంది. బహిరంగ చర్చలో పాల్గొ డానికి గాను ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి మోదట చెప్పినట్టుగానే సరిగ్గా ఉదయం 11 గంటలకు ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస కు చేరుకున్నారు. అప్పటికే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దసంఖ్యలో అక్కడికి రాగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు రాక కోసం ఎమ్మెల్సీ గంటల తరబడి వేచి చూశారు. మధ్యాన్నం 2 గంటలైనా ఎమ్మెల్యే రాకపోవడంతో అందరికీ అభివాదం చేసి కొనకొండ్లకు తరలివెళ్లారు. ఎలాంటి అవాం ఛనీయ ఘనటలు జరుగకుండా రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌడ్, ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్దన నాయుడు పర్యవేక్షించారు.

కాలవకు ఫోన్‌చేసి చర్చకు ఎందుకు రాలేదని ప్రశ్నించిన ఎమ్మెల్సీ: హంద్రీనీవా కాలువ గూర్చి చర్చిద్దామని సవాల్ విసిరి తీరా చర్చిద్దామంటే ఉరవకొండకు ఎందుకు రాలేదని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులను ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ వై.శివరామిరెడ్డి ప్రశ్నించారు. కాలవ శ్రీనివాసులు కోసం రెండు గంటలపాటు వేచి వున్న అనంతరం ఎమ్మెల్సీ స్థానిక ఆర్‌అండ్‌బీ అతిధిగృహం నుండి మధ్యాన్నం ఆయనకు ఫోన్‌చేసి మాట్లాడారు. చర్చించడానికి మీ ఇంటికైనా వస్తానని చెప్పి ఉరవకొండకు రాకపోతే ఎలా అని మీరు వస్తారని చర్చ జరిగితే వాస్తవాలు తెలుసుకుందామని రైతులు పెద్దఎత్తున వచ్చారని ఆయనకు వివరించారు. మీరు ఎక్కడికి పిలిస్తే అక్కడికి వస్తానని చెప్పారని ఉరవకొండ లోని హంద్రీనీవా శిలాఫలకాల వద్దే చర్చిద్దాం రమ్మంటే రాకపోవడం ఏంటని ప్రశ్నిం చారు. మీరు వస్తామంటే మరో రెండు గంటలైనా వేచి ఉంటానని షా మియానాలు ఛైర్లు వేయిస్తాను రమ్మని కాలవను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆహ్వానించారు.

చంద్రబాబు, వైఎస్సార్ వేసిన శిలాఫలకాల పరిశీలన : బహిరంగ చర్చకోసం ఉరవకొండకు వచ్చిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ ముందు విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణంలోగల హంద్రీనీవా శిలాఫలకాలను పరిశీలించేందుకు వెళ్లగా ప్రధాన గేట్లకు అప్పటికే తాళాలు వేసి ఉండటంతో ఆయన గోడెక్కి వెళ్లి శిలాఫలకాలను పరిశీలించారు. చర్చకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హంద్రీనీవా శిలాఫలకాల వద్దకు వస్తారని పోలీసులు ముందే విద్యుత్ సబ్ స్టేషన్ ప్రధాన గేట్లకు తాళాలు వేయించారు. అయినా గోడదూకి వెళ్లి ఎమ్మెల్సీ 1996లో నారా చంద్రబాబు నాయుడు వేసిన, 2004లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి వేసిన శిలాఫలకాలను పరిశీలించి పథకం వివరాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ వేసిన శిలాఫలకానికి పూలమాలవేసి నమస్కరించారు. తిరిగి ఆయన గోడదూకి బయటకు రావడం విశేషం.

దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళి : ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుండి భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి కవితా హోటల్ సర్కిల్‌లోగల దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్..జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ రమణ యాదవ్, మాజీ ఎంపీపీలు రమణారెడ్డి, తిప్పయ్య, రామచంద్ర, నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, నెరమెట్ల తిప్పారెడ్డి, రేణిమాకులపల్లి రామాంజి నేయులు, విజయ్‌కుమార్, దిద్దేకుంట సూరి, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, దోనేకల్లు రాంబాబు, ఆమిద్యాల చెన్నారెడ్డి, మంగమ్మ, కోనాపురం హనుమంతు, ఎర్రిస్వామి, వెలిగొండ బుషప్ప, రఘు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహానాడును విజయవంతం చేద్దాం

శ్రీ సత్య సాయి జిల్లా ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 24న జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నిర్వహించనున్న మహానాడును విజయవంతం చేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో భాగంగా ఇప్పటికే నియోజకవర్గ కేంద్రాల్లో మినీ మహానాడులు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నత కొరకు దివంగత మహానేత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీకి అతిపెద్ద పండుగ మహానాడు అని, రాష్ట్రవ్యాప్తంగా కోటి 20 లక్షల మంది భారీ సభ్యత్వాలను తెలుగుదేశం పార్టీ కలిగి ఉందన్నారు. ప్రధానంగా నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించుకున్న మిని మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలతో పాటు జిల్లా కేంద్రంలో నిర్వహించు మహానాడులో ప్రవేశపెట్టి తీర్మానాలను రాష్ట్ర మహానాడులో చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించు మహానాడుకు ప్రతి ఒక్క కార్యకర్త హాజరై జిల్లా మహానాడుతో పాటు రాష్ట్ర మహానాడులను విజయవం తం చేయాలని కోరారు. అనంతరం మంత్రి సవితమ్మ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అంజనప్ప మహానాడు నిర్వహించేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ కోటి ఆదినారాయణ ,శ్రీరామ్‌రెడ్డి ,రత్నప్ప చౌదరి, రోశయ్యచౌదరి, చంద్రశేఖర్ ,లెక్కల గోపాల్, తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

ఆపన్నులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది - ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్ మే 21ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జబ్బుల బారిన పడి ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాల్లన్నదే నా ఆశయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. బుధవారం రోజున ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను 30 మందికి 33 లక్షల రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, మాజీ మండల అధ్యక్షులు గాజుల శ్రీరాములు, నాగిరెడ్డిపల్లి వెంకటేషులు, డిష్ మురళి, మార్కెట్ యార్డు చైర్మన్ భర్త గోళ్ళ రమేష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాల బండ్ల హనుమంతరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, సర్పంచ్ సందీప్, లాల్ కృష్ణ, ఎంపీటీసీ లింగప్ప, తలారి సత్తి, సాయినాథ్, సురేంద్ర, లింగన్న తదితరులు పాల్గొన్నారు..

చెక్కును బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

వేరుశనగ విత్తనాల రాయితీపై వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించిన మంత్రి సత్య కుమార్

.. రెండు రోజుల్లోగా పంపిణీ మొదలుపెట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, డిఏఓలను ఆదేశించిన ఆరోగ్యశాఖ మంత్రి

ధర్మవరం, మే 21 ప్రభాతవార్త

ఖరీఫ్ సాగు కోసం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ బుధవారం చర్చించారు. వేరుశనగ, కంది, సబ్సిడీ, సరఫరాలో ఏర్పడే సమస్యలపై అచ్చెన్నాయుడును వ్యక్తిగతంగా కలిసి ఈ సమస్యను వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సమస్యలపై సమగ్రంగా చర్చించగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కొన్ని సమస్యలు పరిష్కార మయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారు లతో తక్షణమే చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని సత్యకుమార్ హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, డిఏఓతో కూడా మాట్లాడారు. కలెక్టర్‌కు, డిఏఓకు సంబంధిత అంశాలను వివరించి, సబ్సిడీ పంపిణీలో లోపం లేకుండా త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ కాయల కోసం పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని, నాణ్యతలో రాజీ లేకుండా నాణ్య మైన విత్తన కాయలను పంపిణీ చేయాల న్నారు. పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

కృషి, పట్టుదల ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలం : మంత్రి సవిత

పెనుకొండ మే 21 ప్రభాతవార్త

కృషి, పట్టుదల ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం అవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం పట్టణంలో మంత్రి కార్యాలయంలో విద్యార్థులకు ప్రతిభా పుర స్కార అవార్డులు అందజేసారు. ప్రభుత్వ పాఠశాల కళాశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. తదనంతరం ఆమె మాట్లాడారు.కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలని అధిరోహించొచ్చని అన్నారు. సమాజ సేవకోసమే ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఉందని మంత్రి అన్నారు. ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని దేశాన్ని గడ గడ లాడించిన కరోనా సమయంలో నియోజకవర్గంలో ఎంతోమంది కి ట్రస్ట్ ద్వారా సేవాకార్యక్రమాలు చేశామ న్నారు. సంకల్పం మంచిదైతే విజయం తనంతట తానే దరి చేరుతుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తే జీవితంలో ముం దుకెళ్లడం పెద్ద పనేమీ కాదు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి ,విద్యార్థులు అవసరం మేరకే సెల్ ఫోన్ వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప మండల కన్వీనర్ ప్రసాద్ పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, తెలుగుదేశం నాయకులు తివేంద్ర సోమశేఖర్ , ట్రస్ట్ డైరెక్టర్లు విద్యార్థులు పాల్గొన్నారు..

అమరాపురం కేజీబీవీ విద్యార్థినికి రాష్ట్రస్థాయి అవార్డు ప్రధానం చేసిన మంత్రి నారా లోకేష్

అమరాపురం మే 21 ప్రభాతవార్త

అమరాపురం మండలం కేజీబీవీ పాఠశాల విద్యార్థిని జి.అక్షిత 2025 విద్యా సంవత్సరంలో జరిగిన 10 వ తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనపరిచినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారాలోకేష్ చేతులమీదుగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం లో ఫైనింగ్ స్టార్ అవార్డ్ ను అందుకున్నారు.పదవతరగతి పరీక్షలలో రాష్ట్రస్థాయి కేజీబీవీ పాఠశాలల పరిధిలో 600 మార్కులకుగాను 586 మార్కులు సాధించి అమరాపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థిని జి.అక్షిత రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంక్ సాధించినందుకు ఈ అవార్డ్ దక్కినది.ఈసందర్భంగా అమరాపురం కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ అమరాపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి అవార్డును మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తీసుకోవడం పట్ల జి.అక్షితను ఆమె అభినందిస్తూన్నట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాల సిబ్బంది అభినందించారు. కళ్యాణదుర్గం నియోజక వర్గం కుందుర్తి మండలం విజవల్లి గ్రామానికి చెందిన చిత్తయ్య. ఈరమ్మల కుమార్తె జి.అక్షిత ను గ్రామ ప్రజలు అభినందిచారు.

మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహిద్దాం

- యోగా కోసం పలు స్థలాల పరిశీలన - యోగా సాధనకు నవోదయ విద్యాలయం ప్రాంగణం ఎంపిక - జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

లేపాక్షి, మే 21 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో నిర్వహించేందుకు అవసరమైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ బుధవారం పరిశీలించారు. లేపాక్షి నంది విగ్రహం పరిసరాలను పరిశీలించారు. అనంతరం జటాయువు థీమ్ పార్క్ పరిసరాలను కూడా పరిశీలించారు. వీరభద్రాలయ ప్రాంగణాన్ని, ఉత్తరం వైపున వున్న ప్రధాన మెట్లు దిగువన వున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం లేపాక్షి నవోద య విద్యాలయ ప్రాంగ ణాన్ని పరిశీలించి యోగా చేసుకునేందుకు ఇక్కడే అనువుగా వుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టిఎస్ చేతన్ విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడి జూన్ 21వ తేదీన అంతర్జా తీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్టణంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగానే లేపాక్షిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. యోగా వల్ల శారీరక, మానసిక రుగ్మతలు దూరమవుతాయన్నారు. జీవితంలో యోగాభ్యాసాన్ని ఒక భాగంగా ప్రతి ఒక్కరూ స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా వుందని కలెక్టర్ పేర్కొన్నారు.

జటాయుథీమ్ పార్కును పరిశీలిస్తున్న కలెక్టర్ టిఎస్ చేతన్

నంది విగ్రహం పరిసరాలను పరిశీలిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, డిప్యూటీ తహశీ ల్దార్ కుమారస్వామిరెడ్డి, ఎంపిడిఓ నరసింహమూర్తి, హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, విఆర్ఓ రమేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఏపిఎస్ కళాశాలలో బెస్ట్ రిజల్ట్

- టాప్ ర్యాంక్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందచేసిన మంత్రి సవితమ్మ

- పాల్గొన్న ఇంటర్ బోర్డు జిల్లా అధికారి మౌలా, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ

గోరంట్ల, మే 21 ప్రభాతవార్త

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గోరంట్ల పట్టణంలోని ఎస్ఏపిఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రగతి సాధించడం పట్ల రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ విద్యార్థులను అభినందిస్తూ ప్రతిభా పురస్కారాలను అందచేశారు. ఈ సందర్భంగా పెను కొండ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి మౌలాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మంత్రి సవితమ్మ చేతులు మీదుగా కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన అంకిత, సుభిక్ష, తేజ శ్రీలకు ప్రతిభా అవార్డులు అందచేసి విద్యార్థులను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి సబితమ్మ మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంత మంచి ఫలితాలు సాధించడం గర్వకా రణమని విద్యార్థులతో పాటు కళాశాల కరస్పా ండెంట్ కెంపుల లక్ష్మినా రాయణ, ప్రిన్సిపాల్ కెంపుల సూర్యనారాయణలను మంత్రి అభినందించారు.

ప్రతిభా అవార్డులు అందచేస్తున్న మంత్రి

గోరంట్లలోని ఎస్ఏపిఎస్ కళాశాల (ఫైల్‌ఫోటో)

సాదాసీదాగా జడ్పి సర్వ సభ్య సమావేశం

- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇ వ్వండి - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ - చుక్కల భూముల తొలగింపునకు ప్రత్యేక దృష్టి సారించాం - జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ - పలు సమస్యలను ప్రస్తావించిన ప్రజా ప్రతినిధులు

అనంతపురం సిటీ, మే 21 ప్రభాతవార్త

జిల్లాలోని సమస్యల పరిస్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అద్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అక్షయ్ కుమార్, జడ్పి సిఇఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యలు హాజ్యరు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లా డుతూ.. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు తీసుకొస్తున్న ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరించి ప్రజా ప్రతినిధులకు తెలియజ్యేయాలన్నారు. ఈ సందర్భంగా వైద్య రంగంపై జరిగిన చర్చల్లో జిల్లాలోని పిహెచ్‌సిలలో సమస్యలను పరిష్కరించాలని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. పలు చోట్ల వైద్యుల కొరత, మందుల కొరత, సిబ్బంది కొరతతో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించాలని సూచించగా ఆయా సమస్యలను పరిస్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదే విధంగా జిల్లాలో ఆర్డిటి ద్వారా అందుతున్న వైద్య సేవలు ఆటంకం ఏర్పడే పరిస్థితి ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సభ్యులు సూచించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఇప్పటికే ఆ సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుంటున్నారని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు.

అదే విధంగా చుక్కల భూముల విష యంలో పేద రైతులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, నల్లమాడ జడ్పిటిసి రామచంద్రారెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చుక్కల భూముల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అత్యవసరంగా ఎవరైనా చుక్కల భూమి తొలగింపు అవసరం ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచుతూ అవినీతికి పాల్పడుతున్నారని పలువురు సభ్యులు ఫిర్యాదు చేయగా వాటిపై ప్రత్యేకంగా విచారణ జరిపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మడకశిర నియోజకవర్గంలో సీనియార్టి పాటించకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేస్తున్నారని, దీని వల్ల ఎన్నో నెలలుగా ఎదురు చూస్తున్న రైతులకు అన్యాయం జరుగుతోందని ఆ ప్రాంత జడ్పిటిసి సభ దృష్టికి తీసుకురాగా, దరఖాస్తు చేసిన ప్రతి రైతుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అందించేలా చూస్తామని ఎస్ఈ వివరించారు. అదే విధంగా జిల్లాలోని ప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించేలా చూడాలని అధికారులకు జడ్పి చైర్మన్, కలెక్టర్లు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ సమన్వయకర్తలతో మిథున్ రెడ్డి భేటీ

(మొదటి పేజీ తరువాయి) పనులు ప్రస్తుతం చేయడాన్ని సమావేశంలో పలువురు తప్పు పట్టినట్టు తెలిసింది. ఇందులో భాగంగా హంద్రీనీవా విషయంలో రైతులను సమీకరించి రాబోయే కాలంలో ఆందోళన కార్యక్రమాలు చేయాలని, ఇందులో భాగంగా వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కూడా జిల్లాకు రప్పించే విషయం చర్చకు వచ్చింది. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటికీ విదేశీ నిధులు నిలుపుదల చేయడంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా హంద్రీ నీవాపైన, ఆర్డిటి విషయంలో వైసీపీ తరఫున రాబోయే కాలంలో ఏం చేయాలన్నది త్వరలో యాక్షన్ ప్లాన్ ప్రకటించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. ఇదే సమయంలో హిందూపురం పార్లమెంటుకు మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డిని, అనంతపురం పార్లమెంటుకు మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిని వైసిపి పరిశీలకులుగా పార్టీ అధిష్టాన వర్గం నియమించిందని, వారితో సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమాలు ముందు తీసుకెళ్లాలని నియోజకవర్గాల సమన్వయకర్తలకు ఎంపీ మిథున్ రెడ్డి దిశా దశను తెలియజేసినట్లు సమాచారం. సమావేశంలో అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు ఉషశ్రీచరణ్, మాజీమంత్రి డాక్టర్ శైలజనాథ్, మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, గుంతకల్ వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీమెట్టు గోవింద్ రెడ్డి, సమన్వయకర్తలు దీపిక వేణు రెడ్డి, మక్బుల్, ఈర లక్కప్ప తదితరులు పాల్గొన్నారు. సమావేశము ముగిసిన తర్వాత వైసిపి రాయలసీమ ఇంచార్జి, ఎంపీ మిథున్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఏ నిల